



"ఓ ఇత్తడిగ్లాసు కడగడానికి ఇంతసేపా? ఇలా నత్తలా పనులు చేసేమాటుంటే అసలు నువ్వు చెయ్యనక్కర్లేదు." గట్టిగా పనిమనిషి శ్యామల మీద అరుస్తూ, ఇత్తడిగ్లాసులో వేడినీళ్ళు తెచ్చి, అద్దంముందు ఠంగుమని పెట్టింది వసుంధర.

ఆ మాత్రం అరచినందుకే ఆమెకి ఆయాసంగా ఉంది.

గడ్డానికి తాపీగా సబ్బు పట్టిస్తున్న రామం, "ఎందుకు వసూ, అలా నోరు పారేసుకుని ఆయాస పడతావు? ఇంతకుముందేకదా నువ్వు పెనం కడగమన్నది? అది కడిగాక గ్లాసు కడగడం కొంచెం ఆలస్యం అయి ఉంటుంది! చిన్న చిన్న విషయాలకి అలా అనవసరంగా ఆయాసపడిపోకు. అసలే నువ్వు... ..."

"పట్టి మనిషివి కూడా కాదు!" —అంటారు అంతేకదూ! అయితేమాత్రం, నేనూ మనిషినే! నాకూ కోపతాపాలు ఉంటాయి. అయినా మీరు ప్రతిసారీ దాన్నలా వెనకేసుకుని వస్తున్నారు కాబట్టే అది ఇలా పేట్రేగిపోతోంది." విసురుగా అనేసి, వంటింట్లోకి వెళ్ళిపోయింది వసుంధర.

రామంకి నిట్టూర్పక తప్పలేదు.

*　　*　　*

ఏడాది క్రితం కొత్తగా కాపురం పెట్టాడు రామం ఆ ఊళ్ళో. కొత్తలో పనిమనిషి పెద్ద ప్రాబ్లమ్ అయింది.

"చిన్నపిల్లలతో పనులు చేయించుకోవడం నాకు ఇష్టం ఉండదండీ! పుస్తకాలు ఉండాల్సిన వాళ్ళ చేతుల్లో మసిగిన్నెలు ఉండటం నేను చూడలేను" అంది వసుంధర.

"ముసలి వాళ్ళు వద్దు బాబూ! వాళ్ళు ఒకరోజు వస్తే రెండు రోజులు మానేస్తారు—ఒంట్లో బాగులేదంటూ!" అనికూడా తనే అంది.

రామం నలుగుర్ని వాకబు చేసి ఒక ముప్పై యేళ్ళ పనిమనిషిని కుదిర్చాడు. అది పట్టుమని పదిరోజులు కూడా చేయలేదు.

"మనిషి మహా బద్ధకస్తురాలు. పైగా మురికిగా ఉంటుంది. మరోదాన్ని చూడండి." అంటూ గోముగా భర్త చొక్కా బొత్తాలు పెడుతూ అంది వసుంధర.

"నేనూ బద్ధకస్తుడినై ఉంటే నీకు మనుషుల్లో బద్ధకాన్ని చూడటం అలవాటయి పోయేది. నేను చురుకుగా నీట్‌గా ఉండటంతో వచ్చింది గొడవంతా!" దిగులు నటిస్తూ అన్నాడు రామం.

"పొదురూ, మీకు అన్నీ వేళాకోళాలే!" భర్తకి దూరంగా జరుగుతున్నట్లు నటిస్తూ అంది వసుంధర.

మరో పనిమనిషి కుదిరింది.

దానికి ఆరుగురు పిల్లలు.

ఆరునెలల గుడ్డునుంచీ ఆరేళ్ళ వాడిదాకా వారంలోని ఆరు 'వర్కింగ్‌డేస్'లాగా ఉంటారు, వరసగా.

ఆ వయసు పిల్లల లోకం తల్లితోనే! వాళ్ళు వాళ్ళమ్మ పనిచేసే ఇళ్ళకి దాని కొంగు పట్టుకుని బయల్దేరే వాళ్ళు.

పదిహేను రోజుల్లోనే ఆ పిల్లల గోలతో విసిగిపోయింది వసుంధర.

"ఈ పిల్లం కోడి మనకి వద్దు." అంది స్నానం చేసి వచ్చిన భర్త జుట్టు తువ్వాలుతో తుడుస్తూ.

"ఇంకానయం, పిల్లలే వద్దన్నావు కాదు!"

తువ్వాలుతో పాటు భార్య చేతిని కూడా పట్టుకున్నాడు రామం.

ఆ ఇంట్లోకి ప్రవేశించిన మూడో పనిమనిషి శ్యామల!

వయసు పద్దెనిమిదేళ్ళకి మించి ఉండదు. మనిషి పుష్టిగా, బలంగా ఉంటుంది. రంగు నలుపైనా మంచి కళగా ఉంటుంది మొహం. ఎప్పుడూ శుభ్రంగా ఉతికిన చీర కట్టుకుని ఉంటుంది.

శ్యామల అన్న ఫస్టాల్ బొగ్గుగనిలో పని చేస్తాడు. శ్యామలకి తల్లి మాత్రం ఉంది. కొడుకు ప్రయోజకుడయ్యేదాకా తల్లి అష్టకష్టాలూ పడింది. ఉద్యోగం దొరికాక అతను, "ఇక ఎవరింట్లోనూ పని చేయద్దు. నేను నెలకి నూటయాభై రూపాయలు పంపిస్తాను. చెల్లెలి పెళ్ళికి డబ్బు దాస్తున్నాను." అంటూ తల్లికి ఉత్తరం వ్రాశాడు. అతను చెప్పినట్టుగానే తల్లి అందరిళ్ళలోనూ పని మానేసింది. శ్యామల మాత్రం చీరలు కొనుక్కోడానికైనా ఉంటుందని అన్నకి తెలియకుండా, వసుంధర ఇంట్లో పనికి కుదిరింది. నెలకి నలభై రూపాయల జీతం! ఇంటి పనంతా చేసి బట్టలు ఉతకాలి.

"నేను పనిమనిషి అంటే ఇలా ఉండాలి — అని ఊహించుకున్న విధంగానే ఉంది శ్యామల." అని ఆమె పనిలో చేరిన మూడోరోజే తృప్తిగా అంది వసుంధర.

"హతవిధీ! ఐతే నువ్వు పెళ్ళికి ముందు కాబోయే భర్త ఇలా ఉండాలి — అని ఊహించుకోవడం సంగతెలా ఉన్నా రాబోయే పనిమనిషి ఇలా ఉండాలి — అని ఎక్కువ ఊహించుకున్నావన్న మాట!" భార్యని ఉడికిస్తూ అన్నాడు రామం.

ఆమె సంతోషంగా భర్త భుజంమీద తలవాల్చి, కళ్ళు మూసుకుంది.

కొన్ని రోజుల్లోనే శ్యామలకి వసుంధరకి మంచి నేస్తం కుదిరిపోయింది. జీతం కాక వసుంధర శ్యామలకి రెండు పూటలా కాఫీ పోసేది. చేసుకున్న టిఫెన్ పెట్టేది. అప్పుడప్పుడు సినిమాకి వెళ్ళమని డబ్బులు ఇచ్చేది.

శ్యామల తమ గుడిసె చుట్టూ పెంచిన పూలమొక్కల పూలతో రోజూ దండ గుచ్చి, తెచ్చి వసుంధర కిస్తూ ఉండేది. వాళ్ళిద్దరూ రామం ఆఫీసులో ఉన్నప్పుడు చిన్న చిన్న షాపింగ్‌లు కూడా చేసి వస్తూండేవారు.

ఆ ఏడాదిలో వసుంధరవి రెండు మూడు పాత నైలెక్స్ చీరలు శ్యామల ఒంటిని అలంకరించాయి కూడా!

వసుంధర నెలతప్పినప్పుడు శ్యామల చేసిన హడావిడి అంతా ఇంతా కాదు! ఆ రోజు నుంచీ కడిగిన గిన్నెలు తనే వంట గదిలో సర్దుతోంది. మంచినీళ్ళ బిందె మోయకుండా ఉండటానికి బలవంతంగా రామంచేత ప్లాస్టిక్ ట్యూబ్ కొనిపించింది. రోజూ రోడ్డు మీద కేక వేసుకుంటూ వెళ్ళే ప్రతి పళ్ళబండి వాడినీ పిలిచి బలవంతంగా పళ్ళు కొనిపిస్తోంది. ఫుట్‌పాత్ మీద చవగ్గా అమ్మే అందమైన పాపాయిల ఫొటోలని తన సొంత డబ్బుతో కొని తెచ్చి ఇంటి నిండా తగిలించింది.

అయిదో నెల రాగానే వచ్చి కూతుర్ని తీసుకు వెళతామని రామానికి మామగారు ఉత్తరం వ్రాశారు.

"ఇక ఇరవై రోజులు మాత్రమే మనం కలసి ఉండేది! ఈ పెద్దవాళ్ళకి మరీ హడావిడి! తొమ్మిదో నెల వచ్చాక తీసుకెళ్ళ వచ్చుగా!" చిరాకు, బాధ కలిసి పోయాయి రామం గొంతులో.

ఆ ఉత్తరం వచ్చినప్పట్నుంచీ వసుంధరలో ఏదో మార్పు కనిపిస్తోంది. ఇది వరకటి ఉత్సాహం ఆమెలో కొంచెం కూడా లేదు. ఒంటరిగా ఉన్నప్పుడు ఏదో ఆలోచిస్తూ ఉంటుంది. చీటికీ మాటికీ విసుక్కుంటోంది. శ్యామల మీద విరుచుకు పడటం ఎక్కువైపోయింది ఆమెని వెనకేసుకు వస్తున్నందుకు భర్తని కూడా దులిపేస్తోంది.

"అమ్మగారూ, వెళ్తున్నా!" అనే శ్యామల కేకతో ఆలోచనలనించి బయటపడి ఈ లోకంలోకి వచ్చాడు రామం.

ఎప్పుడూ అలవాటుగా "ఆc, ఆc" అనే వసుంధర గొంతు వినబడలేదు. "ఎక్కడుందబ్బా" అనుకుంటూ లోపలికి వెళ్ళాడు. వంటింట్లో ఒక మూల మోకాళ్ళలో తల దూర్చుకుని కూర్చుని ఉంది వసుంధర.

"వసూ! ఈ టైమ్‌లో నువ్విలా నిరుత్సాహంగా ఉండవచ్చా? ఈ మధ్య ఎప్పుడూ ఏదో ఆలోచిస్తూ ఉదాసీనంగా ఉంటున్నావ్. నీ మనసులో బాధేమిటో నాతో చెప్పు!" సౌమ్యంగా అంటూ, భార్య చుబుకాన్ని పట్టుకుని పైకెత్తాడు ఆమె ముఖాన్ని. వసుంధర కళ్ళల్లో ముత్యాల్లా మెరుస్తూ నీళ్ళు!

త్రుళ్ళిపడ్డాడు రామం.

"ఏడుస్తున్నావా?" ఆందోళనగా అడిగాడు.

వసుంధర గబుక్కున పైటకొంగుతో కళ్ళు అద్దేసుకుంది.

"అబ్బే, ఏంలేదు." కానీ ఆమె గొంతులోని జీర ఏదో ఉందనే చెప్పింది రామానికి.

"మిమ్మల్ని వదిలి వెళ్ళడానికి బాధగానూ, భయంగానూ ఉంది" తేలిగ్గా నవ్వేయడానికి ప్రయత్నించింది.

"అదే నిజమైతే ఈ రుసరుసలూ, కస్సు బుస్సులూ ఎందుకు? ఆ బాధ ఉండమ్మగానీ, దానికన్నా ముఖ్యమైన కారణం మరొకటేదో ఉంది —" రామం నిశ్చయంగా అనుకున్నాడు.

"మీరు ఈ ఆర్నెల్లూ హోటల్‌లో తింటా నంటున్నారుగా, మరి శ్యామలని మానిపించేద్దామా?" హఠాత్తుగా అడిగింది వసుంధర.

రామం ఆశ్చర్యపోయాడు. ఈమధ్య వసుంధర మాటిమాటికి శ్యామలని మానిపించే ఆలోచన చేస్తోంది.

"హోటల్‌లో భోజనం చేసినా ఇల్లు తుడవడం, వీధిలో ముగ్గేయడం, బట్టలుతకడం— లాంటి పనులు ఉండనే ఉంటాయికదా! ఈ ఆర్నెల్లూ కంటిన్యూ చేసేస్తే సరి. ఎలాగా తనకి పదిహేను రూపాయలిస్తే చాలంటోంది..." ఇంకా రామం ఏదో చెప్తూ ఉండగానే, ఏదో పని ఉన్నదానిలా బెడ్‌రూమ్‌లోకి వెళ్ళిపోయింది వసుంధర.

* * *

తెల్లారితే వసుంధర తల్లీ తండ్రీ వస్తారు — ఆమెని తీసుకెళ్ళడానికి!

సాయంత్రం వసుంధర ఏదో ఆలోచిస్తూ మంచంమీద కూర్చుని కిటికీలోంచి బయటికి చూస్తోంది.

రామం బాత్‌రూమ్‌లో స్నానం చేస్తున్నాడు.

వీధిగేటు చప్పుడు కాగానే ఆ వైపుకి చూసింది వసుంధర.

చేతిలో జాజిపూల దండతో లోపలికి వస్తోంది శ్యామల. తను ఇది వరలో ఇచ్చిన నీలం పువ్వులున్న నైలెక్స్ చీర శుభ్రంగా ఉతికి కట్టుకుని ఉంది. తల నిండా కనకాంబరం పూలు కాబోలు ఉన్నాయి.

ఆ పాత చీరలోనే శ్యామల తనకన్నా అందంగా లేదూ ఆ ఒడ్డూ పొడుగూ, అవయవ సౌష్ఠవం తనకెక్కడివి?

## ఒలింపిక్ క్రీడలు 200 కోట్లమంది చూసే అవకాశం!


సమాచార ఉపగ్రహాలను విరివిగా ఉపయోగించడం మూలంగా 1980 ఒలింపిక్ క్రీడలను ప్రపంచంలోని దాదాపు రెండువందల కోట్లమంది ప్రజానీకం చూడగలరని ఎ. పి. యన్. వార్తాసంస్థ తెలుపుతూవుంది.

అంతరిక్షం నుండి టెలివిజన్ కార్యక్రమాల ప్రసారానికి రెండు కమ్యూనికేషన్ ఉపగ్రహ వ్యవస్థలను - రెండు కృత్రిమ భూ ఉపగ్రహాలు "స్టాట్సియనార్ – 4", "స్టాట్సియనార్ – 5"తో కూడిన "ఇంటర్ స్పూత్నిక్" వ్యవస్థను, అట్లాంటిక్ సముద్రంపై "ఎ.ఓ – 1", "ఎ.ఓ – 3" రెండు ఉపగ్రహాలు, హిందూ మహాసముద్రంపై "ఐ. ఓ" ఉపగ్రహంతో కూడిన "ఇంటెల్‌శాట్" వ్యవస్థను ఉపయోగించడం జరుగుతుంది. అంతరిక్షం ద్వారా ఏక సమయంలో మొత్తం 15 టెలివిజన్ కార్యక్రమాలు, భూకేంద్రాల ద్వారా 7–8 టి. వి. కార్యక్రమాలు ప్రసారమవుతాయి. రేడియో, టెలిఫోన్, టెలిగ్రాఫ్ కమ్యూనికేషన్లకు, టి.వి కార్యక్రమాల ప్రసారానికి వీలు కలిగించే మల్టీ ఛానల్ రీట్రాన్స్ పెంటర్లు "స్టాట్సియనార్-4", "స్టాట్సియనార్–5" సోవియట్ ఉపగ్రహాలలో అమర్చబడినాయి. "ఇంటర్ స్పూత్నిక్", "ఇంటెల్‌శాట్" వ్యవస్థలకు సోవియట్ యూనియన్‌లో కొత్త భూతల కేంద్రాలు నెలకొల్పబడ్డాయి.

రేడియో, టెలివిజన్‌ల ద్వారా ఒలింపిక్ కార్యక్రమాల ప్రసారానికి ఒలింపిక్ రేడియో, టి. వి. కేంద్రం నిర్మింపబడింది. డజన్లాది సంచార సాంకేతిక దళాలతోపాటు వందలాది వ్యాఖ్యాతల కాబిన్లూ, తదితర పరికరాలు యీ కార్యక్రమాల ప్రసారం నిరంతరాయంగా కొనసాగడానికి వీలు కలిగిస్తాయి.

# పొన్నూరు "ఏక శిలామూర్తులు"





గుంటూరు జిల్లా, పొన్నూరులో శ్రీ సహస్రలింగేశ్వరస్వామి ఆలయ ఆవరణలో ప్రతిష్ఠింపబడిన ఆంజనేయస్వామి, గరుడాళ్వార్ ఏకశిలా విగ్రహములు లోక ప్రసిద్ధిగాంచినవి. ఆంజనేయస్వామి విగ్రహము ఎత్తు 24 అడుగులు, వెడల్పు 13 అడుగులు, మందము 4 అడుగులు. శ్రీ గరుడాళ్వారు విగ్రహము ఎత్తు 27 అడుగులు, వెడల్పు 14 అడుగులు, మందము 3 అడుగులు గల ఏకశిల నుండి మలచబడ్డాయి. శివకేశవుల ఆలయాలు ఈ దేవాలయ ఆవరణములో నిర్మింపబడటం విశేషం.

మద్రాసు నివాసి శ్రీ స్థపతి పొన్నం బాలాచార్యులు తన 17వ ఏటనే ఆంజనేయస్వామి, గరుడాళ్వారు విగ్రహాలతోపాటు 7 అడుగుల నంది విగ్రహాలను గుంటూరు జిల్లా, ఎడ్లపాడు కొండలలో 2 సంవత్సరములపాటు ఏక దీక్షతో తనయొక్క శిల్పకళా ప్రావీణ్యముతో ఈ ఏక శిలలయందు సృజించారు. ఈ ఆలయ ఆవరణలో మహావిష్ణ్వాలయము, సత్యనారాయణస్వామి, పాండురంగస్వామి, భద్రకాళీ, నవగ్రహాలయములు, అఖండజ్యోతి ఆలయములతోపాటు ఉపాలయములు కూడా నెలకొల్పబడినాయి.

ఇప్పుడు నిర్మాణములోయున్న అఖండజ్యోతి స్తంభము ఎత్తు 45 అడుగులు. శ్రీ సహస్ర లింగేశ్వరాలయములో అభిషేకము చేయడానికి అనుకూలముగా 1008 లింగములు ఏక కాలములో ప్రతిష్ఠింపబడ్డాయి. వీటి మధ్యన చలువరాతి శివలింగము ఏడాది పొడుగున గంధములో నింపబడి యుంటుంది.

శ్రీ కోట జగన్నాధస్వాములవారు ఆలయాభివృద్ధికి 65 యకరముల మాగాణి భూమితో బాటు దాదాపు 2 లక్షల రూపాయలు మూలధనం సేకరించి సహచరులతో కూడి శ్రీ సహస్ర లింగేశ్వరస్వామి సేవా సమితిని 1949 లో నెలకొల్పారు. 1974 లో శ్రీ జగన్నాధస్వామి మరణించారు. రాష్ట్ర దేవాదాయ శాఖవారు 1976 లో వీటిని స్వాధీన పరచుకొన్నారు. ప్రస్తుతం దేవాలయమునకు భక్తులద్వారా సంవత్సరమునకు లక్షరూపాయల ఆదాయం లభిస్తుంది. ఇటీవలనే దేవాదాయ శాఖవారు శ్రీ పులిగొండ సుందరరామశాస్త్రి అధ్యక్షతన ట్రస్టుబోర్డును ఏర్పాటు చేశారు.

[ వి. రాజేంద్రప్రసాదరావు ]

వసుంధర కళ్ళల్లో గిర్రున నీళ్ళు తిరిగాయి.

"అమ్మగారూ, పూలు!" లోపలికి వచ్చింది శ్యామల.

వసుంధర చేతికి పూలదండ ఇస్తూ, ఆమె కళ్ళల్లో నీళ్ళు చూసి విచలిత అయిపోయింది శ్యామల.

## చీకటి చిన్నబోయింది!

"మీరు ఏమీ బాధ పడకండి అమ్మగారూ! చిన్న బాబుగారిని ఎత్తుకుని కులాసాగా తిరిగొస్తారు! అప్పటిదాకా బాబుగారిని జాగ్రత్తగా చూసుకుంటాము నేను" అభయం ఇస్తున్నట్లుగా అన్నా, ఆమె కళ్ళల్లోనూ నీళ్ళు మెరిశాయి.

"నువ్వేం బాబుగారి పెళ్ళానివా? బాబుగార్ని నువ్వు చూసుకోడం ఏమిటే? ఈ ఆర్నెల్లూ అమ్మగారిలా రాజ్యం చేద్దాం అనుకుంటున్నావేమో -నిన్ను మానిపించిగానీ నేనీ ఇల్లు వదిలి వెళ్ళను!" పిచ్చి పట్టిన దానిలా అరిచింది వసుంధర.

శ్యామల అవాక్కైపోయి గోడకి అంటుకుపోయింది.

అప్పుడే బాత్ రూమ్ నుంచి వచ్చిన రామం, వసుంధర ఏమి అందో వినలేదుగానీ ఏదో ఆవేశంగా అరవడం మాత్రం విన్నాడు. "ఎందుకలా గొంతు చించుకుంటావ్ వసూ? పాపం, నీ కోసం అంత ప్రేమగా పూలు తెచ్చింది శ్యామల. దాన్ని అలా బెదరగొడ్తావెందుకు?" కొంచెం విసుగ్గా అన్నాడు.

"ఆహా, ప్రేమ! నెల్లాళ్ళుగ చూస్తున్నాను, ప్రతిదానికీ మీరు దాన్ని వెనకేసుకు రావడం, సానుభూతి కురిపించడం! నేను లేని ఈ ఆర్నెల్లూ దాంతో కులుకుదామన్న దుర్బుద్ధే మీకు లేకపోతే, దాన్ని పని మానిపించేస్తానంటే ఏవో కుంటిసాకులు చెప్తారు తప్ప, ఒప్పుకోరెందుకని?" నెల్లాళ్ళుగా మనసులో దాచుకున్న విషాన్ని కక్కేసింది వసుంధర.

"ఆపండి!" వెర్రిదానిలా అరిచింది శ్యామల.

"మీ మనసులో ఇంత కుళ్ళు ఉందని నాకిప్పుడే తెలిసింది. లేకపోతే ఎప్పుడో పని మానేసేదాన్ని. సినిమాల్లోనూ, మీరు చదివే పుస్తకాల్లోనూ పని మనిషి అంటే ఎంతో నీచమైన దానిలా చూపిస్తారని నాకు తెలుసు. ఆ పుస్తకాలు చదివి పని మనిషి అంటే అయ్యగారిని వల్లో వేసుకునే టక్కులాడి లాగానే మీరు అనుకుంటారు. ఆ కథలు వ్రాసేదీ మీలాంటి వారే! మాకు నీతి నియమాలుంటాయని మీకు తెలియ చెప్తూ కథలు వ్రాయడానికి, మాకు చదువు లేదుగామరి! అదే మా బలహీనత. పని మనుషులంతా నీతి, జాతీ లేని వాళ్ళనుకోవడం మీ బలహీనత. ఇన్ని రోజులుగా చూస్తున్నా నన్ను నమ్మనందుకు నాకేం బాధలేదు. కానీ ఇన్నేళ్ళుగా కాపురం చేస్తున్నా మీ భర్తని కూడా అనుమానిస్తున్నారంటేనే నాకు ఆశ్చర్యంగా ఉంది. మీ మనసులో అనుమానం అనే చీకటి వచ్చేసింది. నేను మీ ఇల్లు వదిలి వెళ్ళినా అది మీ మనసును వదిలి వెళ్తుందని నాకు నమ్మకం లేదు. ఈ శ్యామల కాకపోతే మరో నిర్మల వెంట తిరుగుతున్నారేమో- అనే బాధ మిమ్మల్ని పీడిస్తూనే ఉంటుంది?" అంటూ తన మనసులోని అన్ని భావాలు చెప్పేద్దామనుకుంది శ్యామల.

కానీ అన్నింటినీ వ్యక్తం చేయగల సామర్థ్యం ఆమెకి లేదు. కనుకనే ఆవేశంతో వణుకుతున్న పెదవులని అదుపులోకి తీసుకుంటూ, "నేనట్లాంటి దాన్ని కాను. రేపట్నుంచీ పనిలోకి రాను." అని మాత్రం అని జారుతున్న చీకటి తెరల మధ్య నడుచుకుంటూ వెళ్ళిపోయింది.

ఆ రెండు మాటల్లోనే ఆమె మనసులో ఎంత బాధపడిందో గ్రహించగలిగింది వసుంధర. అందుకే వెళ్తున్న ఆమె వైపు తలెత్తి చూడలేకపోయింది.

ఆరుబయట చిక్కబడుతున్న చీకటి చందమామ ఆగమనంతో తెల్లబోయింది.